# ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు ఎలక్షన్ కమిషన్ బాధ్యత

## భారత రాజ్యాంగం ECI కి కల్పించిన ఈ హక్కును ప్రశ్నించే వీలు లేదు

**బోయిని సత్యనారాయణ, అడ్వకేట్**




- **2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే సూపర్‌వైజర్లుగా నియమించాలనే ఎన్నికల సంఘం (ECI) నిర్ణయాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ (TMC) వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు "మే 2, 2026"న కొట్టివేసింది**

లెక్కింపు ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని, కేంద్ర ఉద్యోగుల నియామకం చట్టవిరుద్ధం కాదని కోర్టు స్పష్టం చేసింది.

**తీర్పు వివరాలు – ముఖ్యాంశాలు**
పిటిషన్ కొట్టివేత.. ఎవీజ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించగా, ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోకూడదనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఎవీజ పిటిషన్ ను తిరస్కరించింది.

**ECI అధికారం**
ఎన్నికల కమిషన్‌కు అధికారులను నియమించే అధికారం ఉందని, లెక్కింపు ప్రక్రియకు కేంద్ర ఉద్యోగులను నియమించడం చట్టవిరుద్ధం కాదని కోర్టు పేర్కొంది.

**ప్రధాన వాదనలు**
కేంద్ర ఉద్యోగులు మాత్రమే లెక్కింపులో పాల్గొంటే పక్షపాతం జరిగే అవకాశం ఉందని ఎవీజ ఆరోపించింది. అయితే,

- **కౌంటింగ్ కేంద్రాల్లో CCTV నిఘా, మైక్రో-అబ్జర్వర్లు, అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారని కోర్టు గుర్తు చేసింది**

**సెక్షన్ల ప్రస్తావన**
రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 (ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణ, నియంత్రణ) ప్రకారం ఎన్నికల సంఘానికి విస్తృత అధికారాలు ఉంటాయని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రస్తావించడం జరిగింది.

- **ఓట్ల లెక్కింపు మే 4న జరగాల్సి ఉండగా, సుప్రీం కోర్టు తీర్పుతో ఈసీ నిర్ణయం అమలు కానుంది**

మే 2, 2026న ఈ పిటిషన్‌ను పరిష్కరిస్తూ సుప్రీంకోర్టు ఇకపై ఈ విషయంలో ఎటువంటి పునర్విచారణకు లేదా అదనపు ఆదేశాలకు అవకాశం లేదని స్పష్టం చేసింది. ఈ తీర్పు సందర్భంగా ధర్మాసనం చేసిన కీలక వ్యాఖ్యలు ఇవి...అదనపు ఆదేశాలు అవసరం లేదు

- **No Further Orders Necessary.. ఈ పిటిషన్‌పై ఇకపై ఎటువంటి అదనపు ఆదేశాలు జారీ చేయాల్సిన అవసరం లేదని, కేసును ముగిస్తున్నామని జస్టిస్ పి.ఎస్. నరసింహ మరియు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం పేర్కొంది**

**పక్షపాతం అనే ఆలోచన తప్పు**
Fallacy of Allegiance.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అధికార పార్టీకి విధేయులుగా ఉంటారని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు




కేంద్రంలోని పార్టీ నియంత్రణలో ఉంటారని భావించడం ఒక "పొరపాటు" (Fallacy) అని కోర్టు వ్యాఖ్యానించింది.

- **వారంతా ప్రభుత్వ ఉద్యోగులని, ఎన్నికల సమయంలో వారు ఎన్నికల కమిషన్ పరిధిలోకి వస్తారని గుర్తు చేసింది్ని**

**సర్క్యులర్‌ను గౌరవించాలి**
- Letter and Spirit..ఏప్రిల్ 13న ఎన్నికల కమిషన్ జారీ చేసిన సర్క్యులర్‌ను "అక్షరాలా మరియు స్ఫూర్తితో" (In letter and spirit) అమలు చేయాలని, దానిని తాము మార్చబోమని కోర్టు స్పష్టం చేసింది. ఆ సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా లేదని తెలిపింది

**ఈసీ విచక్షణ**
EC's Prerogative.. లెక్కింపు పర్యవేక్షకులుగా ఎవరిని నియమించాలనేది ఎన్నికల కమిషన్ యొక్క ప్రత్యేక అధికారం అని, అందులో రాజకీయ పార్టీల సమ్మతి అవసరం లేదని కోర్టు పేర్కొంది.

- **మే 4న ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో, ఈ తీర్పుతో ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయమని సుప్రీంకోర్టు నిర్ధారించింది**

రాజకీయ ప్రేరిత ఉద్దేశాలతో కోర్టులో ఇటువంటి కేసులు ఫైల్ చేయడం తగదని సుప్రీంకోర్టు సున్నితంగా మందలించింది. భారత రాజ్యాంగంలో ప్రతి వ్యవస్థ విధులు బాధ్యతలు స్పష్టంగా చెప్పబడి ఉన్నాయని సుప్రీం కోర్ట్ స్పష్టం చేసింది.

- **రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలు తమ ప్రయోజనాల కొరకు, తాము అనుకున్నటువంటి .. తాము ఆశిస్తున్నటువంటి ఉద్దేశాలతో కోర్టుల అభిప్రాయాలను ప్రభావితం చేయలేరని దేశ అత్యున్నత న్యాయస్థానం సుతి మెత్తగా మందలించింది**

కోర్టులు కూడా రాజ్యాంగ ప్రాదేశిక సూత్రాల నిర్దేశంతోనే పనిచేస్తాయని.. రాజ్యాంగ సూత్రాలు, కోర్టుల కార్య నిర్వహణ విభిన్నంగా ఉండవని న్యాయస్థానం స్పష్టం చేసింది

# తెలంగాణ అస్మిత నుండి

## అస్తిత్వ పోరాటంలో మునిగిపోయిన బి.ఆర్.ఎస్

### 25 ఏళ్ల ప్రస్థానం.. పదేళ్ల పాలన.. బీఆర్ ఎస్ ఒక హిస్టరీ!

**గజెల్లి రాజేంద్ర ప్రసాద్,సోషల్ అనలిస్ట్**

- **TRS అంటే తెలంగాణ..తెలంగాణ అంటే TRS అనే గుర్తింపు సాధించిన తెలంగాణ రాష్ట్ర సమితి ఇప్పుడు తన వైభవం కొరకు మరో పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉంది**

- **తెలంగాణ రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విభజించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలంటూ.. తొలి దశలో చేపట్టిన ఉద్యమం ఒక చరిత్రగా మిగిలిపోగా..మలి దశ ఉద్యమాన్ని భుజానికెత్తుకున్న తెలంగాణ రాష్ట్రసమితి- టీఆర్ ఎస్..మరో చరిత్రను సృష్టించింది**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది. అయితే.. దీనిలో సబ్బండ వర్గాల నుంచి ఉన్నత స్థాయి వరకు అందరిపాత్రా ఉంది. దండలో దారంలా వీరందరినీ కలిపిన ఏకైక పార్టీ తెలంగాణ రాష్ట్రసమితి...

- **2001, ఏప్రిల్ 27న ప్రారంభమైన టీఆర్ ఎస్ ప్రస్థానం.. మధ్యలో బీఆర్ ఎస్‌గా మారి.. నేటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంది**

- **ఈ పాతికేళ్లలో రెండు సార్లు అధికారంలోకి కూడా వచ్చిన ఈ పార్టీ.. ప్రస్తుత పరిస్థితి ఏంటి?**



భవిష్యత్తు ఏంటి? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చ

తెలంగాణ పౌరులను ఒకప్పుడు.. సెంటిమెంటు అస్త్రంతో ముడి వేసిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. నిధులు-నీళ్లు-నియామకాలను ప్రధాన ఆయుధంగా మలుచుకున్నారు. ఇంటికొకరు చొప్పున కాదు.. ఇంటిల్లిపాదీ ఉద్యమంలో పాల్గొనేలా తనదైన వాగ్బాణాలు సంధించి.. తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపారు.

- **కానీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత..నిధులు-నీళు -నియామకాల విషయంలో జరిగిన తేడా.. కేసీ ఆర్ అస్తిత్వాన్ని, టిఆర్ఎస్ ఉరఫ్ బిఆర్ఎస్ అస్తిత్వాన్ని ప్రశ్నించేలా చేసింది**

- **దీనికితోడు కుటుంబ పాలన.. కుటుంబ పార్టీ అనే రెండు అపవాదులు బిఎస్‌బి ముద్రలాగా టీఆర్ ఎస్‌ను ఇప్పటికీ వేధిస్తున్నాయి**

ఈ పరిణామాల క్రమంలోనే కుటుంబం నుంచి బయటకు వచ్చిన సొంత బిడ్డ కవిత.. వేరు కుంపటి పెట్టుకుని.. అస్త్రాలు సంధిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

- **కాళోజీ నారాయణరావు చెప్పినట్టు.. ప్రశ్నించే ఒక గొంతును చిదిమేస్తే.. లక్షలాది గొంతుకలు విచ్చుకుంటాయన్న ధోరణి.. కేసీఆర్ విషయంలో స్పష్టమైంది**

- **నెక్స్టేంటి?**

- **ప్రస్తుత పరిస్థితిలో బీఆర్ ఎస్ రాజకీయ పార్టీగానే మిగిలిపోయిందన్న వాదనను తుడిచిపెట్టాల్సిన అవసరం ఉంది**

ఉద్యమ సమయంలో ఎలా అయితే.. సమస్యలపై గళం విప్పారో.. ఏ బడుగుల కోసం.. ఏ సబ్బండ వర్గాల కోసం కట్టుబడి ఉన్నామన్న కేసీఆర్.. అదే వర్గాల కోసం.. నేడు నడుంబిగించాల్సిన అవ సరం ఉంది. కుటుంబ పార్టీ ముద్రను తుడిచి పెడుతూ.. సమాజ పార్టీగా.. అందరి పార్టీగా బీఆర్ఎస్‌ను మార్చగలిగితేనే నేడు ఆ పార్టీకి భవిత..అప్పుడే రానున్న రోజుల్లో నూతన తేజం తో కనిపిస్తుంది అనడంలో సందేహం లేదు.

- **ఊరూవాడా జెండాలు ఎగరడం బాగున్నా.. అంతకుమించి.. ఏదో ఆశిస్తున్న సమాజాన్ని అక్కున్న చేర్చుకోవాల్సిన అవసరం పార్టీకి ఎంతైనా ఉంది**

# వడ్ల కొనుగోళ్లలో జాప్యం తో రైతులకు ఇబ్బందులు







**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
వడ్ల కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు అని బీఆర్ఎస్ నాయకులు గుర్రం రాజశేఖర్ రెడ్డి అన్నారు. వారు మీడియా తో మాట్లాడుతూ కష్టపడి పండించిన వడ్లు కేంద్రాల్లో రోజుల తరబడి కుప్పలుగా పడి పడివుంటున్నాయి ప్రభుత్వం ముందుగా ప్రకటించిన ధాన్య సేకరణ లక్ష్యాలు, బోనస్ ప్రకటనలు అమలు కాకుండా పక్కన పడిపోవడం, నిర్లక్ష్య పూరిత ప్రణాళికలు మాత్రమే కనిపిస్తున్నాయి అన్నారు. బోనస్ మొత్తం ఖర్చు పెరగకుండా ఉండాలనే రాజకీయ లక్ష్యంతోనే వడ్ల కొనుగోళ్లను స్థాయి తగ్గించి, వాటిని తక్కువ రేటుకు ప్రైవేట్ మిల్లర్లకు, దళారులకు చేరేలా మార్గం తెరుస్తున్నారని రైతులు అందరూ అనుమాన పడుతున్నారు అన్నారు. ప్రత్యేకంగా దొడ్డు, సన్న రకాల వడ్ల కొనుగోళ్లలో జరుగుతున్న స్తబ్ధత, కొత్త ఆన్‌లైన్ ట్రక్‌షీట్, జీపీఎస్ వంటి నిబంధనలు వల్ల కేవలం రైతులకు, కొనుగోలు కేంద్రాల కార్యక్రమాలకు అవస్థలు పెరిగాయి కానీ ప్రభుత్వం మాత్రం ఈ అసౌకర్యాలను త్వరగా సరిచేయడానికి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదు అన్నారు. లారీలు పెద్దగా రాక, వడ్లు కేంద్రాల్లోనే నేల మీద కుప్పలుగా పేరుకుపోవడం, వాటి తేమ పెరుగుతున్నదని, ఇటువంటి పరిస్థితులతో ప్రభుత్వ నిర్వహణ లోపం తెలుస్తుంది అన్నారు. ప్రభుత్వం మాటల్లో మాత్రమే రైతులను ఆదుకుంటామని హామీలు ప్రకటించి, వడ్ల కొనుగోళ్లను సమయానికి ప్రారంభించడం మాత్రం చేయకపోవడం వల్ల చిన్న రైతులు దళారుల ముందు మోకరించి తక్కువ రేటుకే వడ్లు అమ్ముకోవాల్సి వస్తుంది అని అన్నారు. అసలు ప్రాథమిక అవసరమైన వడ్ల కొనుగోలు వ్యవస్థను సమర్థంగా నడిపించడంలో ప్రభుత్వం విఫలం అయింది ప్రభుత్వం వడ్ల కొనుగోలు వ్యవస్థను త్వరితగతిన, పారదర్శకంగా, రైతు హితంతో కూడిన విధంగా నిర్వహించకపోతే, ఇప్పటికే కష్టాల్లో ఉన్న రైతులు మరింత దెబ్బతింటారని బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు.

# మైసిరెడ్డి పల్లి రైతులకు అవగాహన కార్యక్రమం

## మట్టి పరీక్ష కిట్ లను పరిచయం చేసిన శాస్త్రజ్ఞులు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మైసిరెడ్డిపల్లి గ్రామంలో భారత వరి పరిశోధనా సంస్థ (ICAR--IIRR) ఆధ్వర్యంలో మట్టి ఆరోగ్య నిర్వహణ (Soil Health Management) పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో రైతులు తమ నేలను తామే సులభంగా పరీక్షించుకునేందుకు భారత వరి పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన ప్రత్యేక మట్టి పరీక్ష కిట్ లను రైతులకు పరిచయం చేశారు. ఈ కిట్ ద్వారా భూమిలోని పోషక స్థాయిలను గుర్తించి, సరైన ఎరువుల వినియోగంపై శాస్త్రీయ నిర్ణయాలు తీసుకునే విధానాన్ని వివరించారు.
కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డా. బ్రజేంద్ర గారు




తన బృందంతో కలిసి మట్టి పరీక్ష కిట్ వినియోగంపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఆయనతో పాటు డా. కావిరాజు గారు పాల్గొని రైతులకు ప్రాయోగికంగా వివరించారు.
ఈ సందర్భంగా భారత వరి పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన ఒక్కొక్కటి -1000 విలువ గల 35 మట్టి పరీక్ష కిట్లను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమం మేడ్చల్ కు చెందిన అడ్వకేట్ మరియు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సలహాదారు శ్రీ చీర్ల చంద్రశేఖర్ గారి సహకారంతో, మాజీ సర్పంచ్ కరుణాకర్ మరియు కౌన్సిలర్ నిశిత రెడ్డి గారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మట్టి పరీక్షలపై ఆసక్తి చూపించి, భవిష్యత్తులో ఈ విధానాలను అనుసరించేందుకు ముందుకు వచ్చారు.

# పాలమూరు పట్టణాభివృద్ధికి ప్రణాళికలు

మహబూబ్‌నగర్ పట్టణాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని, అధునాతన హంగులతో నగరంలో పార్కులు, వాకింగ్ ట్రాక్స్ అభివృద్ధి చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతర కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భారీ నిధులు సమీకరించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతునట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో రూ.50 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్‌కు కార్పొరేషన్, ముడా ఛైర్మన్లతో కలిసి శంకుస్థాపన చేశారు. నగర సుందరీకరణలో భాగంగా పట్టణంలో ఖాళీగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పార్కులు, ఓపెన్ జిమ్ కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నామని, ఇప్పటికే మూడా ఆధ్వర్యంలో అనేక పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో ఉన్న మైదానాలకు వేలాది మంది వాకర్స్ వస్తుండటంతో వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాకింగ్ ట్రాక్, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

